మాజీ సర్పంచుల సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ నిర్లక్ష్యం

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య

మాజీ సర్పంచుల జేఏసీ రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య

సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 22: మాజీ సర్పంచుల సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతున్నదని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు. ఈ మేరకు పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ సర్పంచుల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరం మంగళవారంతో ఐదో రోజుకు చేరింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ఆధ్వర్యంలో నాయకులు తమ సంఘీభావం ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పెండింగ్ బిల్లుల విడుదల విషయంలో ప్రభుత్వం, అధికారులు వ్యవహరిస్తున్న విధానం హేయనీమన్నారు. మాజీ సర్పంచ్‌లకు బీఆర్ఎస్ అండగా నిలుస్తుందని చెప్పారు. తెలంగాణ సర్పంచుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదగిరిగౌడ్ మాట్లాడుతూ, పెండింగ్ బిల్లుల సాధనలో భాగంగా నవంబర్ 4న హైదరాబాద్‌లోని పెద్దమ్మతల్లి గుడివద్ద 'చలో హైదరాబాద్ పోరుబాట' నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్‌రెడ్డి, మాట్ల మధు, ప్రధాన కార్యదర్శి పూడూరి నవీన్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు అక్కెనపల్లి కరుణాకర్, కుంబాల మల్లారెడ్డి, తదితరులున్నారు.

ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తిని కాపాడిన పోలీసులు

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 22: సిరిసిల్లలోని మానేరు వంతెనపై ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్న వ్యక్తిని తంగళ్లపల్లి పోలీసులు కాపాడారు. మానేరు వంతెనపై మంగళవారం ఓ వ్యక్తి వంతెన పైనుంచి దుంకేందుకు యత్నించగా, అటు వైపు నుంచి తంగళ్లపల్లి వెళ్తున్న పోలీసులు గమనించి కాపాడారు. తర్వాత ఆటోలో దవాఖానకు తరలించారు. అతడి వివరాలు తెలియాల్సి ఉంది.

కళాశాల ఆకస్మిక తనిఖీ

చందుర్తి, అక్టోబర్ 22: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వై శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలోని పలు రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కళాశాల అధ్యాపకులతో సమావేశం ఏర్పాటు చేశారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఇక్కడ అధ్యాపక బృందం, సభ్యులున్నారు.

పాఠశాల తనిఖీ

చందుర్తి, అక్టోబర్ 22: చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను మంగళవారం జిల్లా విద్యాధికారి రమేశ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను తరగతి గదులను సందర్శించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఇక్కడ మండల విద్యాధికారి వినయ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు వేముల సుజాత, ఉపాధ్యాయులు గుర్రం బాలకిషన్, కొత్తూరు శ్రీధర్, రాకం రవికుమార్, కాపీల నరేశ్ తదితరులున్నారు.

పోలీసుల ఔదార్యం

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 22 : తంగళ్లపల్లి మండల కేంద్రంలో మృతుడి కుటుంబానికి తంగళ్లపల్లి పోలీసులు బియ్యం వితరణ చేశారు. వారం రోజుల క్రితం యువకుడు జంగంపల్లి బాబు గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. మంగళవారం బాబు కుటుంబ సభ్యులను పరామర్శించి, 50 కేజీల బియ్యాన్ని అందజేశారు.

కీచక టీచర్ సస్పెన్షన్

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 22 (నమస్తే తెలంగాణ) : పాఠశాలలో విద్యార్థినులపట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన టీచర్ నరేందర్‌ను సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యాధికారి రమేశ్‌కుమార్ మం గళవారం ఉత్తర్వులు జారీ చేశారు. సిరిసిల్ల పట్టణంలోని గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ తెలుగు ఉపాధ్యాయుడు నరేందర్ విద్యార్థినులతో అసభ్యకరంగా ప్రవర్తించాడంటూ ఆరోపణలు వచ్చాయి. ఈనేపథ్యంలో డీఈవో రమేశ్‌కుమార్ పలువురు ఉపాధ్యాయులతో కమిటీ వేసి విచారణ జరిపించారు. విచారణ కమిటీ ఇచ్చిన నివేదిక తో సదరు టీచర్ అసభ్యకరంగా ప్రవర్తించింది వాస్తవమని తేలడంతో సస్పెండ్ చేసినట్లు డీఈవో తెలిపారు. ఈఘటనపై పోలీసులు సోమవారం టీచర్‌పై పోక్సో చట్టం కింద కేసు న మోదు చేసిన విషయం తెలిసిందే.

కారు బీభత్సం

వేములవాడ రూరల్, అక్టోబర్ 22 : వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపురం శివారులో మద్యం మత్తులో ఓ వ్యక్తి కారు నడిపి బీభత్సం సృష్టించాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, జగిత్యాల జిల్లాకు చెందిన ఓ వ్యక్తి వేములవాడ నుంచి సిరిసిల్ల వైపు మద్యం మత్తులో కారులో వెళ్తూ నాలుగు ద్విచక్రవాహనాలు, ఒక ఆటోను ఢీకొట్టడంతో వాహనాలు ధ్వంసమయ్యాయి. ఒకరికి గా యాలు కాగా దవాఖానకు తరలించారు. మద్యం మత్తులో కారు నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని, మద్యం మత్తులో ఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసునమోదు చేశామని పోలీసులు తెలిపారు.

వేములవాడ పట్టణంలో ఆటోమేటిక్ సీసీ కెమెరాలు

- ప్రధాన కూడళ్లలో ఏర్పాటు
- ఇకపై నేరుగా జరిమానాలు
- అవగాహన కల్పిస్తూ కూడళ్లలో ఫ్లెక్సీలు

వేములవాడ, అక్టోబర్ 22: ప్రముఖ పుణ్యక్షేత్ర పట్టణమైన వేములవాడలో పలు కూడళ్ల వద్ద ట్రాఫిక్ నిఘా నేత్రాలను పోలీసులు ఏర్పాటు చేశారు. వేములవాడ రాజన్న క్షేత్రానికి నిత్యం వేలాదిమంది భక్తులు వాహనాల్లో తరలివస్తుంటారు. వీరితోపాటు పట్టణ జనాభా కూడా పెరిగిపోయినందున ట్రాఫిక్ నిబంధనలను మరింత కఠినతరం చేస్తూ, ప్రమాదాల నుంచి ప్రజలను రక్షించేందుకు పోలీసులు చర్యలకు ఉపక్రమించారు. ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఆటోమేటిక్‌గా జరిమానాలు విధించేందుకు సిద్ధమయ్యారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే నేరుగా జరిమానా!

పోలీసు శాఖ ఏర్పాటు చేసిన ప్రత్యేక నిఘా నేత్రాలతో ఇకపై నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు ఆటోమేటిక్‌గా జరిమానాలు పడతాయి. ఒకే వాహనంపై ముగ్గురు ప్రయాణిస్తే రూ.1200, సెల్‌ఫోన్ మాట్లాడుతూ, డ్రైవింగ్ చేస్తే రూ.1000, రాంగ్ రూట్‌లో ప్రయాణిస్తే రూ.200, హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే రూ.100 జరిమానా విధించనుంది. ఈ ట్రాఫిక్ నిబంధనలు పాటించని వా హనాలను ఆటోమేటిక్‌గా సీసీ కెమెరాలు గుర్తించి జరిమానాను మొబైల్‌కు పంపిస్తుంది.

వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్‌లో ప్రజలకు అవగాహన కల్పించేందుకు పోలీసులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

ప్రధాన కూడళ్లు ఇవే...

వేములవాడ పట్టణంలో తెలంగాణ అమరవీరుల స్తూపం, చెక్కపల్లి బస్టాండ్ తెలంగాణ చౌక్ ప్రాంతాల్లో ప్రస్తుతానికి ఆటోమేటిక్ సీసీ కెమెరాల ద్వారా ట్రాఫిక్ జరిమానాలు విధిస్తున్నాయి. ఇప్పటికే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయగా ప్రస్తుతానికి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు.

ప్రజలకు అవగాహన కల్పిస్తూనే నేరుగా ట్రాఫిక్ జరిమానాలు విధించేందుకు పోలీసు శాఖ సిద్ధమైంది. అయితే తర్వాత క్రమంలో పట్టణంలో మరిన్ని కూడళ్లలో కెమెరాలు ఏర్పాటు చేసేందుకు కూడా పోలీసులు సిద్ధమవుతున్నారు. వాహనదారులు అప్రమత్తంగా లేకపోతే ఇకపై ఆటోమేటిక్‌గా జరిమానాలు విధించబడతాయని పోలీస్ శాఖ హెచ్చరిస్తోంది. భద్రతా ప్రమాణాలతో ప్రయాణ గమ్యాన్ని చేర్చడమే కాకుండా నిండు ప్రాణాన్ని కాపాడుతుందని ఇందులో భాగంగానే ప్రజలను అప్రమత్తం చేసేందుకు, మాత్రమే ఈ ప్రయత్నం చేస్తున్నట్లు పోలీసు శాఖ పేర్కొంది.

అప్రమత్తం చేసేందుకే..

రహదారుల ప్రమాదాల్లో చాలామంది ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రజలను అప్రమత్తం చేసేందుకే ఆటోమేటిక్ కెమెరాలను ఏర్పాటు చేసి ట్రాఫిక్ జరిమానాలను విధిస్తున్నాం. చిన్న ప్రయాణానికైనా హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని కోరుతున్నాం. ఇప్పటికే ఆటోమేటిక్ సీసీ కెమెరాలు ప్రారంభించి ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించని వారికి జరిమానా విధిస్తున్నాం. ఆటోమేటిక్ కెమెరాల ద్వారా నేరుగా యజమానులకు జరిమానా వెళుతుంది.

-వీరప్రసాద్ సీఐ
వేములవాడ

తడిసి ధాన్యం కొనుగోలు చేయాలి

వట్టెంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు మనోహర్‌రెడ్డి

వేములవాడ రూరల్, అక్టోబర్ 21 : తడిసి ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వేములవాడ రూరల్ మండలం వట్టెంల, శాత్రాజుపల్లి శివారులోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ, సోమవారం రాత్రి కురిసిన వర్షానికి ధాన్యం అక్కడక్కడ తడిసిందన్నారు. ప్రభుత్వం ముందుచూపుతో కొనుగోలు కేంద్రంలోని తడిసిన ధాన్యంను ముందుగా కొనుగోలు చేయాలని తెలిపారు. ఆయన వెంట ప్యాక్స్ డైరెక్టర్ రాజయ్య, మ్యాకల శ్రీనివాస్, సతీశ్ రెడ్డి, గుడిసె అనిల్, బాలయ్య, సాయిగౌడ్, స్వామిరెడ్డి, మధుసూదన్, శ్రీనివాస్, రాజిరెడ్డి తదితరులున్నారు.

రేపు రాజన్న హుండీ లెక్కింపు

వేములవాడ టౌన్, అక్టోబర్ 22 : వేములవాడ శ్రీపార్వతీ రాజరాజేశ్వరస్వామివారి హుండీ లెక్కింపు రేపు గురువారం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో వినోద్‌రెడ్డి పేర్కొన్నారు. ఆలయ ఓపెన్‌స్లాబ్‌పై ఉద యం 8 గంటలకు నిర్వహించే ఈ హుండీ లెక్కింపులో ఆలయ ఉద్యోగులు, సిబ్బంది విధిగా హాజరుకాగలరని తెలిపారు.

ఎల్ ఆర్ఎస్ దరఖాస్తుల స్క్రూటిని సకాలంలో పూర్తి చేయాలి

కలెక్టరేట్, అక్టోబర్ 22 : జిల్లాలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల స్క్రూటినీని సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ పట్టణ ప్రాంతాలు, ఇతర గ్రామీణ ప్రాంతాల్లో వచ్చిన మొత్తం 42,942 ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు, వివరాలను మండలాల వారీగా కలెక్టర్ తెలుసుకుంటూ పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ ప్రక్రియ నాలుగు దశల్లో పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్దేశించిందని కలెక్టర్ తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, ఇన్‌చార్జి డీపీవో శేషాద్రి, ఇరిగేషన్ ఈఈ అమరేందర్‌రెడ్డి, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు మీర్జా ఫసహత్ అలీబేగ్, సంపత్ రెడ్డి, ఇంజినీరింగ్ అధికారులు, ఎంపీవోలు, రెవెన్యూ సిబ్బంది, తదితరులున్నారు.

విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి

చందుర్తి,(రుద్రంగి) అక్టోబర్ 22: విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని టీచర్లను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. మంగళవారం రుద్రంగిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదిలో విద్యార్థులకు ప్రశ్నలు వేసి, సమాధానాలు రాబట్టారు. అనంతరం కిచెన్, స్టోర్‌రూంను పరిశీలించారు. విద్యార్థులు వారు అన్ని రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. ఇక్కడ ఆర్‌అండ్‌బీ డీఈ శాంతయ్య, డీఈవో రమేశ్ కుమార్, టీచర్ వనిత తదితరులున్నారు.

పీహెచ్‌సీ పనులు త్వరగా పూర్తి చేయాలి

చందుర్తి, అక్టోబర్ 22: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవన తుది దశ పనులను త్వరితగతన పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలో రూ.కోటీ 56 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణ పనులను ఆర్‌అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టగా కలెక్టర్ తనిఖీ చేశారు. భవన నిర్మాణ గదులు, ఆవరణను పరిశీలించారు. దవాఖాన నూతన భవనంలోకి వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని వైద్యాధికారి సంపత్‌కు సూచించారు. ఇక్కడ ఇన్‌చార్జి ఎంపీడీవో నటరాజ్, మండల వైద్యాధికారి సంపత్ కుమార్ ఉన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

వీర్నపల్లి, అక్టోబర్ 22: విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం అన్నారు. మండల కేంద్రంలో రోడ్డు వెడల్పులో భాగంగా చేపట్టాల్సిన విద్యుత్ పనులను ఏడీఈ శ్రీధర్‌తో కలిసి పరిశీలించారు. ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు నిర్మాణంలో భాగంగా అడ్డుగా ఉన్న స్తంభాలను తొలగించి, మరో స్థానంలో ఏర్పాటుకు రూ.46 లక్షలతో నిధులు మంజూరైనట్లు తెలిపారు. రూ.10లక్షలతో షిఫ్టింగ్ పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఆయన వెంట సెస్ సిబ్బంది ఉన్నారు.

ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలి

కలెక్టరేట్, అక్టోబర్ 22 : విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడిపై పోక్సో కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ డిమాండ్ చేశారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సిరిసిల్ల గీతానగర్ పాఠశాల ఎదుట ధర్నా చేసి కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు వినతిపత్రం అందించారు. ఇక్కడ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర రాకేశ్, నాయకులు సాయి భరత్, శివ, ప్రణయ్ తదితరులున్నారు.

హమాలీల సమస్యలు పరిష్కరించాలి

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 22 : హమాలీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని హమాలీ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ పంతం రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం తంగళ్లపల్లి మండలం జిల్లెల్లలోని నేరెళ్ల సింగిల్‌విండో కార్యాలయ ఆవరణలోని మార్కెట్ యార్డులో నాలుగు గ్రామాల హమాలీ కార్మికులతో కలిసి సింగిల్‌విండో చైర్మన్ కోడూరి భాస్కర్‌గౌడ్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నాగరాజు, బాచుపల్లి శంకర్, పిట్టల బాలయ్య, రాజ నర్సు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

కుక్కకాటుతో బాలుడికి గాయాలు

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 22: మండల కేంద్రంలోని బీసీ కాలనీలో బోడ శ్రీనివాస్ కుమారుడు హార్దిక్ (4)పై వీధి కుక్క మంగళవారం దాడిచేసి గాయపరిచింది. దీంతో బాలుడిని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించి చికిత్స చేయించారు. గ్రామంలో వీధి కుక్కలు పలుమార్లు పలువురిని దాడి చేసి గాయపరుస్తునాన అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఆత్మగౌరవ సభకు తరలిరండి

సిరిసిల్ల టౌన్, అక్టోబర్ : జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నేడు(బుధవారం) మాదిగ, మాదిగ ఉపకులాల ఆత్మగౌరవ సభ నిర్వహిస్తున్నట్లు మాదిగ, మాదిగ ఉపకులాల ఐక్యవేదిక కన్వీనర్ కత్తెర దేవదాస్, మున్సిపల్ కౌన్సిలర్ లింగంపల్లి సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణను ప్రభుత్వం వెంటనే చేపట్టాలని, ప్రభుత్వ నియామకాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఆవునూరి వెంకట్రాములు, బొడ్డు నారాయణ, నేదూరి లక్ష్మణ్, ఎడ్ల నరేశ్, గడ్డం కిరణ్, బట్టు సురేందర్, మంద నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలిప్పించాలి

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 22: పాడి పశువులకు సీజనల్ వ్యాధులు సంక్రమించే అవకాశం ఉన్నందున టీకాలిప్పించాలని జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి రవీందర్ రెడ్డి రైతులకు సూచించారు. మంగళవారం తిమ్మాపూర్‌లో పాడి పశువులకు గాలికుంటు నివారణ టీకాలను ఇప్పించారు. అనంతరం పశువుల కోసం అవసరమైన మందులను రైతులకు అందించారు. ఇక్కడ మండల పశువైద్యాధికారి రేణుక, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ రాహుల్, వీఎల్‌వో నరేందర్, ఎల్ఎస్ఏ శ్రీనివాస్, తదితరులున్నారు.

చలో సిరిసిల్ల పోస్టర్ ఆవిష్కరణ

బోయినపల్లి, అక్టోబర్ 22: బోయినపల్లి మండల కేంద్రంలో మంగళవారం మాదిగ ఉప కులాల ఆత్మ గౌరవ సభ 'చలో సిరిసిల్ల' పోస్టర్‌ను ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగను అభినందించేందుకు ఈనెల 23న చలో సిరిసిల్ల కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు ఆవునూరి ప్రభాకర్, బొడ్డు రామన్న, కత్తెరపాక రవీందర్, తిరుపతి, బాబు, మల్లారం చందు, నరేశ్‌లున్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

చందుర్తి,అక్టోబర్ 22: చందుర్తి మండల కేంద్రంలోని పలు ఎరువుల దుకాణాల్లో మంగళవారం జిల్లా వ్యవసాయాధికారిని ఆఫ్జాల్ బేగం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి, ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఇక్కడ మండల వ్యవసాయాధికారి దుర్గరాజు ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

కోనరావుపేట, అక్టోబర్ 22: కొలనూర్ గ్రామంలో సింగిల్ విండో పరిధిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సింగిల్ విండో చైర్మన్ సంకినేని రామ్మోహన్‌రావు ప్రారంభించారు. ఇక్కడ సింగిల్ విండో వైస్ చైర్మన్ మహేశ్‌యాదవ్, తిరుపతియాదవ్, సీఈవో రాజేశం తదితరులున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I, Aaluri Krishnaveni D/o. Aaluri Kishan Reddy, (Old Name) H.No.1-78/1, Gopalraopally, Tadoor, Thangallapally Mandal Rajanna Sircilla Dist. My Father Surname was Changed Aaluri Krishnaveni D/o. ALOORI KISHAN REDDY (New Name)

NTK-00000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189

ఘనంగా కుమ్రం భీం జయంతి వేడుకలు

కుమ్రం భీం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, బీఆర్ఎస్ నాయకులు

సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 22: జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం కుమ్రం భీం జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక తెలంగాణ భవన్‌లో నిర్వహించిన వేడుకల్లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ పాల్గొని కుమ్రం భీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, కుంబాల మల్లారెడ్డి, గజభీంకార్ రాజన్న, కోడి అంతయ్య, విజయేందర్‌రెడ్డి, అన్నారం శ్రీనివాస్, జవహర్‌రెడ్డి, కంచర్ల రవిగౌడ్, గుగ్లిళ్ల అజయ్‌గౌడ్, తదితరులున్నారు.

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 22: అస్తిత్వ పోరాటాలకు స్ఫూర్తి కుమ్రం భీం అని మాజీ జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు అన్నారు. మంగళవారం కుమ్రం భీం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భీం పోరాలాలు, సేవలను కొనియాడారు. ఇక్కడ సెస్ డైరెక్టర్ వర్స కృష్ణహరి, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సింగారం దేవరాజు, అందె సుభాశ్, భూక్యా శంకర్‌నాయక్, జబ్బార్, బాల్‌రాజ్ నర్సాగౌడ్, తదితరులున్నారు.

వేములవాడ, అక్టోబర్ 22: వేములవాడ పట్టణంలోని న్యూ అర్బన్ ప్రాథమిక పాఠశాలలో కుమ్రం భీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ హెచ్ఎం విక్కుర్తి లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు సావనపల్లి కళావతి, మంజుల, విద్యార్థులు న్నారు.

కోనరావుపేట, అక్టోబర్ 22: నిమ్మపల్లి గ్రామంలో లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర ఇన్‌చార్జి బానోతు నరేశ్‌నాయక్ ఆధ్వర్యంలో ప్రధాన కూడలిలో ఉన్న కుమ్రం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళుర్పించారు. ఇక్కడ జిల్లా మీడియా ఇన్‌చార్జి రాజు నాయక్, నాయకులు వాల్యానాయక్, రాజు నాయక్, మోహన్, కిషన్, సాగర్ తదితరులున్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఉపాధ్యాయుల నిరసన

బద్దెనపల్లిలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 22 : విద్యారంగ సమస్యలు, పెండింగ్ డీఎలు, పీఆర్సీ, తదితర సమస్యలను తక్షణమే పరిష్కరించాలంటూ టీపీయూఎస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. మంగళశారం తంగళ్లపల్లి మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన విరామసమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సాంస్కృతిక కార్యదర్శి ఉప్పాల శ్రీనివాస్, టీపీయూఎస్ ఉపాధ్యాయ సంఘ నేతలు, ఉపాధ్యాయులున్నారు.

ఇల్లంతకుంట, అక్టోబర్ 22 : తెలంగాణ ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో మం గళవారం ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న అన్ని డీఏలను ఏరియల్స్‌తో స హా చెల్లించాలని, పీఆర్సీని వెంటనే ప్రకటించాలన్నారు. అన్ని రకాల పెండింగ్ బిల్లులను చెల్లించాలన్నారు. నేటి నుంచి టీపీయూఎస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ధర్మబద్ధంగా నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. ఇక్కడ మండల టీపీయూఎస్ సంఘం నాయకులున్నారు.

బోయినపల్లి, అక్టోబర్ 22: పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల డీఏలలు, పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలని టీపీయూఎస్ జిల్లా అధ్యక్షుడు గసికంటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ ధర్మగ్రహ దీక్షలో భాగంగా